ఘనంగా గోదాదేవి రంగనాయకుల కల్యాణ వేడుకలు

నవతెలంగాణ-దోమకొండ

మండల కేంద్రంలోని లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం గోదాదేవి రంగనాయకుల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. కళ్యాణానికి ముఖ్య అతిథిగా జెడ్పీటీసీ తిరుమల్‌గౌడ్, సర్పంచ్ నల్లపు అంజలి శ్రీనివాస్, ఆలయం అర్చకులు పాల్గొని ప్రత్యేక పూజలు చేసి ఘనంగా స్వామి వారి కళ్యాణం వేడుకలు నిర్వహించి, స్వామివారికి అక్షింతలు వేశారు. అనంతరం ఆలయ ఆవరణలో భక్తులకు అన్నదానం చేశారు. పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రాజేందర్, గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


వేడుకల్లో పాల్గొన్న జెడ్పీటీసీ తదితరులు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
1
సోమవారం | జనవరి 15, 2024 | www.navatelangana.com

బ్యాంగిల్ స్టోర్‌లో అగ్ని ప్రమాదం

నవతెలంగాణ-గాంధారి

మండల కేంద్రంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో టైలరింగ్, బ్యాంగిల్ స్టోర్‌లో మంటలు చెలరేగాయి. బస్టాండ్ ఎదురుగా ఉన్న గంగ రాజయ్య షాపులో విజయ గత కొన్ని నెలలుగా టైలరింగ్, బ్యాంగిల్స్‌స్టోర్ నడుపుతోంది. ఈ క్రమంలో ఉదయం టైలరింగ్, బ్యాంగిల్ స్టోర్ నుంచి పొగలు రావడంతో వెంటనే బ్యాంగిల్ స్టోర్ యజమానికి ఫోన్ చేసి తెలపగా షట్టర్ తాళం తీసి చూడగా మంటలు అంటుకున్నాయి. దీంతో వెంటనే స్థానికులు ఫైర్ స్టేషన్‌కు ఫోన్ చేయగా ఫైర్ స్టేషన్ సిబ్బంది వచ్చి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. అప్పటికే దాదాపు రూ.50 వేలకుపైగా నష్టం వాటిల్లిందని యజమాని విజయ తెలిపారు.


మంటలార్పుతున్న ఫైర్‌సిబ్బంది

ఉల్లాసంగా.. ఉత్సాహంగా..

- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఘనంగా భోగి వేడుకలు
- చిన్నాపెద్దా తేడా లేకుండా పతంగులు ఎగురవేత
- సౌండ్‌బాక్సులు ఏర్పాటు చేసి నృత్యాలు
- భోగి నేపథ్యంలో భోగిపండ్లకు భలే గిరాకీ
- అలరించిన ముగ్గులు

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా భోగి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. చిన్నాపెద్దా తేడా లేకుండా పతంగులను ఎగురవేశారు. సౌండ్‌బాక్సులు ఏర్పాటు చేసుకుని.. పాటలు వింటూ.. నృత్యాలు చేస్తూ.. ఉల్లాసంగా ఉత్సాహంగా పతంగులు ఎగురవేశారు. ఇక భోగి పండుగ నేపథ్యంలో భోగి పండ్లకు గిరాకీ పెరిగింది. కాగా.. మహిళలు, యువతులు తమ ఇంటి వాకిట్లో వేసిన రంగురంగుల ముగ్గులు చూపరులను ఆకట్టుకున్నాయి.


నగరంలో పతంగులు ఎగురవేస్తున్న స్నేహితులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

భోగి పండుగలో భాగంగా నిజామాబాద్ నగరంలోని ప్రతి కాలనీ సందడిగా మారింది. నగరంలోని వినాయక్‌నగర్, ఆర్యనగర్ నుంచి సంజీవయ్య కాలనీ వరకు, ఇటు పెద్ద బజార్, న్యాలకల్ రోడ్డు నుంచి గూపన్‌పల్లి, ముబారక్ నగర్ తదితర ప్రాంతాల్లో ప్రధానంగా యువకులు తమ ఇంటి భవనంపై డీజే సౌండ్‌బాక్సులను ఏర్పాటు చేసుకుని పాటలు వింటూ.. నృత్యాలు చేస్తూ పతంగులను ఎగురవేశారు.

పిండి వంటలతో మహిళలు బిజీబిజీ..

సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళలు తమ ఇంటి వద్ద పిండివంటలు చేయడంలో బిజీబిజీ అయ్యారు. ప్రధానంగా సంక్రాంతి అంటే.. ముందుగా పిండివంటల్లో గుర్తొచ్చే సకినాలు, అప్పాలు, అరిసెలు చేయడంతో సందడిగా మారింది.



ఆర్యనగర్‌లో ముగ్గువేస్తున్న అక్కాచెల్లెళ్లు..


వాకిట్లో ముగ్గువేస్తున్న మహిళ



పాటలు వింటూ.. పతంగులు ఎగురవేస్తున్న యువకులు


ఉత్సాహంతో పతంగి ఎగురవేస్తున్న చిన్నారులు

భోగి పండ్లకు భలే గిరాకీ..



భోగి పండగ రోజు ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు భోగి పండ్లను పోస్తారు. అందులో భాగంగా భోగి పండ్లకు భలే గిరాకీ ఏర్పడింది. ప్రధానంగా రేగు పండ్లు, చెరుకు గడలు, పచ్చి శనగలు, జీడి పండ్లు, జామపండ్లతో పాటు తదితర పండ్లతో పిల్లలు భోగ భాగ్యాలతో ఆనందంగా ఉండాలని కోరుకుంటూ భోగి పండ్లను పోయడం ఆనవాయితీగా వస్తోంది. అందులో భాగంగా వీటికి ఆదివారం భారీ గిరాకీ నెలకొంది. రేగు పండ్లు పావుకిలో రూ.20, చెరుకు గడ మూర రూ.20, జీడి పండ్లు 100 గ్రాములకు రూ.30, పచ్చి శనగ రూ.20, జామ పండ్లు కిలో రూ.50పైన ధరలు పలికాయి. అయితే రేగుపండ్లు, జీడిపండ్లను మహారాష్ట్రతో పాటు ఇతర ప్రాంతాలను నుంచి ఇక్కడికి తీసుకువచ్చి వ్యాపారులు విక్రయించారు.


ఇందిరా ప్రియదర్శిని కాలనీలో ముగ్గు


నగరంలో భోగి పండుగను తెలిపే ముగ్గు


గాయత్రినగర్‌లో..



కోటగల్లీలో..



పలు మండలాల్లో.. భోగి పండుగ

నవతెలంగాణ-లింగంపేట్/బోధన్

భోగి పండుగ సందర్భంగా ఆదివారం మహిళలు, యువతులు ఆసక్తితో ముగ్గులు వేశారు. సంక్రాంతి ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు భోగి పండుగ మండలంలోని ఆయా గ్రామాల్లో ఘనంగా జరుపుకున్నారు. ముందస్తుగా యువతులు ఇండ్ల ముందు వాకిళ్లలో రంగురంగుల ముగ్గులు వేసి గొబ్బెమ్మలు పెట్టి పాలు పొంగించారు. అనంతరం ఇంట్లో మిఠాయిలు కుటుంబ సభ్యులకు పంపిణీ చేశారు. అనంతరం యువకులు గాలిపటాలు ఎగురవేస్తూ కేరింతలు వేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు గాలిపటాలు పోటాపోటీగా ఎగురవేశారు.

నవతెలంగాణ-బోధన్

పట్టణంలోని ఆచన్‌పల్లి సమీపంలోని గ్రీన్ ల్యాండ్స్ కమ్యూనిటీలో ఆదివారం భోగి పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం భోగిమంటలు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మహిళలకు ముగ్గుల పోటీలు, చిన్నారులకు గాలిపటాలు ఎగురవేయటంలో పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో గ్రీన్ ల్యాండ్స్ నిర్వహణ కమిటీ కార్యదర్శి నగేష్‌బాబు, ఉపాధ్యక్షులు గంగాధర్ పటేల్, ట్రెజరర్ శ్రీనివాస్‌రెడ్డి, సహాయ కార్యదర్శి వేణుగోపాల్, కమిటీ సభ్యులు వెంకటేశ్వర్‌రావు, అప్పలనాయుడు, శ్రీనివాస్‌రావు, నాయినికృష్ణ, రాంరెడ్డి, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వైద్యం కోసం రూ.5లక్షల మంజూరు పత్రం అందజేత


ఎంపీ బీబీపాటిల్‌ను కలిసిన స్థానిక ప్రతినిధులు

నవతెలంగాణ-జుక్కల్

బ్రెయిన్ ట్యూమర్, క్యాన్సర్ వ్యాధితో చికిత్స పొందుతున్న వ్యక్తికి జహీరాబాద్ ఎంపి బి.బి.పాటిల్ కృషితో రూ.5లక్షల మంజూరు పత్రంను అందజేశారని నాగల్ గావ్ సర్పంచ్ కపిల్ పటేల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన సర్పంచ్ మాట్లాడుతూ నాగల్‌గావ్ గ్రామానికి చెందిన సంతోష్ గత కొంత కాలంగా క్యాన్సర్, బ్రెయిన్ ట్యూమర్ వ్యాధితో బాధపడుతున్నాడు. హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో ఇన్ పేషెంట్‌గా చేరాడు. చికిత్సలు చేసినప్పటికీ చివరిగా బ్రెయిన్‌కు శస్త్ర చికిత్స చేయాలని వైద్యులు సూచించారు. వెంటనే పెషెంట్ తండ్రి హరికృష్ణ తన దృష్టికి తేవడంతో వెనువెంటనే జహీరాబాద్ ఎంపి బిబి పాటిల్‌ను కలిసి ఆయన దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన ఎంపి వెంటనె అప్పటి సీఎం కేసీఆర్‌ను కలిశారని తెలిపారు. వారు స్పందించి చికిత్స చేసేందుకు ఎల్‌ఓసీ కోరి వైద్యం, శస్త్ర చికిత్స చేయాలని ఆదేశాలు జారీచేసి వైద్యం ప్రారంభించారని వివరించారు. కాగా ఆదివారం వైద్యం కొరకు రూ.5 లక్షలు మంజూరు పత్రాన్ని అందించి, డబ్బులను ఆసుపత్రి ఖాతాలో జమ చేసి బ్రెయిన్ ట్యూమర్ చికిత్స ప్రారంభించారని కుటుంబీకులు తెలిపారు.

నియోజకవర్గ ప్రజలు అభివృద్ధి పథంలో కొనసాగాలి

నవతెలంగాణ-పిట్లం

జుక్కల్ నియోజకవర్గ ప్రజలు అభివృద్ధి పథంలో కొనసాగాలని ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఆయన నివాస గృహంలో భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలు, అష్ట, ఐశ్వర్యాలతో వర్ధిల్లాలన్నారు. పాడి పంటలు, సిరి సంపదలతో జీవించాలని అన్నారు. గాలిపటాలు ఎగరవేసే సమయంలో పెద్దలు, చిన్నారులు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. భవనాల గోడలపై, విద్యుత్ తీగల దగ్గర రహదారుల, గల్లీలలో గాలిపటాలు ఎగరవేయవద్దని, ప్రదేశాలు, మైదానాలు ఎంపిక చేసుకొని ఎగరవేస్తూ సంతోషంగా పండగను నిర్వహించుకోవాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, శ్రేయోభిలాషులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గెలుపోటములు సమానంగా స్వీకరించాలి

- రిటైర్డ్ ఉపాధ్యాయులు ముక్కర ప్రతాపరెడ్డి

నవతెలంగాణ-లింగంపేట్

క్రీడల్లో గెలుపోటములు సమానంగా స్వీకరించాలని రిటైర్డ్ ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు ముక్కరపు ప్రతాపరెడ్డి, సంజీవరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని ముస్తాపూర్ గ్రామంలో మండల స్థాయి వాలీబాల్ క్రీడ పోటీలు శనివారం ప్రారంభించారు. సంక్రాంతి ఉత్సవాల్లో భాగంగా ముగింపు కార్యక్రమం ఏర్పాటు చేశారు. వాలీబాల్ విజేత ప్రథమ స్థానం మోతే జట్టుకు రూ.6000 నగదు, ముస్తాపూర్ ద్వితీయస్థానం సాధించడంతో రూ.3000 నగదును అందజేశారు. అనంతరం క్రీడాకారులకు కప్పును అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడల్లో గెలుపోటములు సమానంగా స్వీకరించాలని, ఓడిపోయిన వారు గెలుపు కోసం ప్రయత్నించాలన్నారు. ప్రతి క్రీడాకారులు తన నైపుణ్యతను చాటుకోవాలని మండల, జిల్లా, రాష్ట్ర స్థాయికి ఎదగాలని అలాంటి క్రీడాకారులకు అన్ని విధాలుగా సహకరిస్తామన్నారు. క్రీడ నిర్వాహకులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు సంజీవరెడ్డి, సుధాకర్‌రెడ్డి, నరేష్, సిద్దు, అంజయ్య, మహేష్, సాయిలు, సత్యం, ప్రశాంత్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.


బహుమతి అందజేస్తున్న దృశ్యం

రక్తదానానికి ముందుకు రావాలి

నవతెలంగాణ-కామారెడ్డి

మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు వైద్యశాల రాజు(48) రక్తహీనతతో బాధపడుండటంతో తో వారికి కావలసిన రక్తం ఓ నెగిటివ్ రక్తనిధి కేంద్రాలలో లభించకపోవడంతో కామారెడ్డి రక్తదాతల సమూహ ఉపాధ్యక్షుడు కిరణ్ మానవతా దృక్పథంతో స్పందించి 53వ సారి రక్తదానం చేసి ప్రాణదాతగా నిలిచారని డాక్టర్ బాలు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2007లో కామారెడ్డి రక్తదాతల సమూహం ఏర్పాటు చేశామని, అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి కావలసిన రక్తం దొరకక ఇబ్బందులు పడకూడదని మంచి ఉద్దేశంతో ఏర్పాటు చేసినట్టు వివరించారు. పేషంట్ కుటుంబ సభ్యులు రక్తదానానికి ముందుకు రావాలని అన్నారు. ప్రస్తుతం సమాజంలో రక్తదానంపైన అవగాహన పెరిగిందని చాలామంది యువకులు సంవత్సరానికి 4 సార్లు రక్తదానం చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. 53వ సారి రక్తదానం చేసిన కిరణ్‌కు తెలంగాణ టూరిజం కార్పొరేషన్ పూర్వ చైర్మన్ ఇంటర్నేషనల్ వైష్ ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా తరపున అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ డివిజన్ సెక్రెటరీ, కామారెడ్డి రక్తదాతల సమూహ ఉపాధ్యక్షుడు జమీల్, టెక్నీషియన్లు జీవన్, వెంకటేష్, సంపత్‌లు పాల్గొన్నారు.



మందిరంలో స్వచ్ఛ కార్యక్రమం

నవతెలంగాణ-బిచ్కుంద

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు ఈనెల 14 నుంచి 22 వరకు దేవాలయాల శుద్ధికరణ కార్యక్రమంలో భాగంగా బిజెపి పార్టీ నుంచి జహీరాబాద్ పార్లమెంట్ టికెట్ ఆశిస్తున్న సైంటిస్ట్, డాక్టర్ పైడి ఎల్లారెడ్డి సూచన మేరకు "మార్పు కోసం ఒక అడుగు" స్వచ్ఛంద సేవ సంస్థ సభ్యుల ఆధ్వర్యంలో బిచ్కుంద మండల కేంద్రంలోని కాశీ విశ్వనాథ స్వామి దేవాలయంలో స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సోమయప్ప స్వామి మాట్లాడుతూ.. దేవాలయ శుద్ధికరణ కార్యక్రమాలు చేపట్టాలని, దేవాలయాలను మామిడి తోరణాలతో పూలతో అలంకరించి పూజా కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రజలు సుఖసంతోషాలతో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొల్పి భోగి, సంక్రాంతి, కనుమ పండగ జరుపుకోవాలని ఈ సందర్భంగా ప్రజలకు పండగ శుభాకాంక్షలు తెలిపారు. బీజేవైఎం సభ్యులు జ్ఞానేశ్వర్, మార్పు కోసం ఒక అడుగు స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు తోటసాయిలు, నారాయణ, రజనీకాంత్, సత్యనారాయణ, కృపాకర్, చంద్రశేఖర్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉన్నారు.


స్వచ్ఛకార్యక్రమంలో పాల్గొన్న దృశ్యం

ఆత్మహత్యాయత్నం చేసిన యువకుడికి కౌన్సెలింగ్

- తల్లిదండ్రులకు అప్పగింత

నవతెలంగాణ-కామారెడ్డి

ఆత్మహత్యాయత్నం చేసిన యువకుడికి పోలీసులు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఆత్మహత్య చేసుకోవడం నేరమని తల్లిదండ్రులు ఎప్పుడైనా.. పుత్రుల ఉన్నతిని కోరుకుంటారని, తల్లిదండ్రులు మందలించారని ఆత్మహత్య చేసుకోవడం సరికాదని కామారెడ్డి రైల్వే ఎస్సై తావు నాయక్ అన్నారు. వివరాల్లోకి వెళ్తే కామారెడ్డి జిల్లా బీబీపేట మండలం జనగామ గ్రామానికి చెందిన సాకలి వినయ్‌కుమార్ తనను తల్లిదండ్రులు మందలించారని ఆదివారం కామారెడ్డి రైల్వే స్టేషన్ పరిధిలో ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నిస్తున్న సమయంలో అతనిని గమనించిన రైల్వే పోలీసులు, ఆర్పిఎఫ్ పోలీసులు యువకుడిని కామారెడ్డి రైల్వే స్టేషన్‌కు తరలించి కౌన్సెలింగ్ నిర్వహించారు. అనంతరం యువకుడిని అతని తల్లిదండ్రులను పిలిపించి అప్పగించారు.


యువకుడి అప్పగింత

ఆత్మకూర్‌లో చౌక ధరల దుకాణం తనిఖీ

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

మండలంలోని ఆత్మకూర్ గ్రామంలో గల చౌక ధరల దుకాణాన్ని ఆదివారం జిల్లా విజిలెన్స్ కమిటీ డైరెక్టర్ మనోహర్‌రెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎలక్ట్రానిక్ మిషన్‌పై గోనెసంచి వేసి తూకం వేయకూడదని రేషన్ డీలర్‌కు ఆయన ఆదేశించారు. గ్రామాలోని పలు చోట్ల తూకం సరిగా వేయడం లేదని తన దృష్టికి వచ్చిందని ఆయన పేర్కొన్నారు. ఎలక్ట్రానిక్ మిషన్‌పై గోనెసంచి వేసి తూకం వేయడం వల్ల 600 గ్రాముల బియ్యం లబ్ధిదారులు కోల్పోతాడని ఆయన అన్నారు. ఉదయం 8గంటల నుంచి 12గంటల వరకు తిరిగి సాయంత్రం 4గంటల నుంచి రాత్రి 8గంటల వరకు దుకాణాలు తెరిచి ఉంచాలని ఆయన తెలిపారు. నాగిరెడ్డిపేట మండలంలో ఆయా గ్రామాలల్లో కొనసాగుతున్న చౌక ధరల దుకాణాలలో అవకతవకలు జరిగితే కఠిన చర్యలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు.


రేషన్ దుకాణాన్ని తనిఖీ చేస్తున్న అధికారి

నవతెలంగాణ
నిజామాబాద్
2
సోమవారం జనవరి 15, 2024 www.navatelangana.com

ఇందూరు తిరుమలలో కన్నుల పండుగగా గోదా కళ్యాణం

నవతెలంగాణ-మోపాల్



పూజలు నిర్వహిస్తున్న భక్తులు

మండలంలోని నర్సింగ్‌పల్లి గ్రామంలో ఆదివారం ఇందూరు తిరుమల దేవాలయాన్ని అంగరంగ వైభవంగా ముస్తాబు చేశారు. వేద పండితులు, అర్చక స్వాములు సంపత్ కుమారాచార్య, రోహిత్ కుమారాచార్య శ్రీ గోదాదేవి కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. భక్తులు అశేషంగా పాల్గొనడంతో ఆలయ ప్రాంగణం కోలాహలంగా మారింది. భక్తి పాటలపై ప్రముఖ నిర్మాత, ఆలయ కమిటీ చైర్మన్ దిల్ రాజు ఆడి పాడి చిందులేశారు. అందరినీ భక్తి పారవశ్యంలో మునిగేట్టు చేశారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు నర్సింహారెడ్డి దంపతులు, విజయ సింహారెడ్డి దంపతులు, దిల్‌రాజు దంపతులు, నరాల సుధాకర్, నర్సారెడ్డి, రవీందర్ యాదవ్, లక్ష్మి, గంగారెడ్డి, సాయిలు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బిక్నెల్లిలో కుక్కల స్వైర విహారం

నవతెలంగాణ-బోధన్



బోధన్ మండలం బిక్నెల్లి గ్రామంలో గత రెండు రోజుల నుంచి పిచ్చికుక్కలు స్వైర విహారం చేస్తూ పలువురుని గాయపరుస్తున్నాయి. గ్రామంలోని ఎనిమిదో తరగతి విద్యార్థికి, ఓ చిన్నారికి, మరో ఇద్దరు వృద్ధులకు కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయని గ్రామస్తులు తెలిపారు. దాంతో స్పందించిన కుటుంబీకులు బాధితులను బోధన్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యం అందించారు. చిన్నారులు కాలనీలలో ఆడుకోవాలన్నా.. పాఠశాలకు, అంగన్వాడీ కేంద్రాలకు వెళ్లాలన్నా.. భయపడుతున్నారని గ్రామస్తులు తెలిపారు. గ్రామపంచాయతీ పాలకులు తక్షణమే పిచ్చికుక్కలను పట్టుకుని దూర ప్రాంతాలకు తరలించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ విషయమై సర్పంచ్ నాగకళను వివరణ కోరగా రెండు మూడు రోజుల్లో పిచ్చికుక్కలను పట్టుకొని ఊరిబయట పంపించే ఏర్పాటు చేస్తామని ఆమె తెలిపారు.

ఓబన్న 217వ జయంతి వేడుకలు



చిత్రపటానికి పూలవేసి నివాళు అర్పిస్తున్న సంఘం నాయకులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా నవీపేట్ మండల్ ధర్మారం ఏ గ్రామంలో స్వతంత్ర సమరయోధుడు ఒడ్డెర ఓబన్న 217 జయంతి సందర్భంగా తెలంగాణ వడ్డెర ఉత్తు సంఘం ఆధ్వర్యంలో వడ్డెర ఉత్తుదారుల సంఘం కులస్తులు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు విడగొట్టి చిన్న వడ్డెనా మాట్లాడుతూ.. ఇప్పటివరకు ఏ ప్రభుత్వం మా కులస్తులను గుర్తించలేదు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించినందుకు చాలా సంతోషంగా ఉంది అన్నారు. వడ్డెర కులస్తులు బాగా ఎనుకబడి ఉన్నారు కాబట్టి వారిని ఆదుకోవాలని ప్రభుత్వానికి ఈ సందర్భంగా విన్నవించారు అదేవిధంగా మా వడ్డెర కుల సంఘాలకు 20 లక్షలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా ఎస్టీ జాబితాలో చేర్చి ఎస్టీ కోటను పెంచాలని ఈ ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు సూర్య నర్సింలు గ్రామా ప్రధాన కార్యదర్శి బుధస్ నారాయణ ఉపాధ్యక్షులు బుద్ధంగుల తిరుమల జనరల్ సెక్రెటరీ బోధ లచ్చయ్య సభ్యులు విడగొట్టి సుదర్శన్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు తెలంగాణ వడ్డెర ఉత్తుదారులు సంఘం మా కులస్తులు అతిపెద్ద సంఖ్యల పాల్గొని మా వడ్డెర ఓపెన్ ద జయంతిని గ్రాండ్ గా నిర్వహించారు.

ఎన్.పీ.ఆర్.డీ వికలాంగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-బోధన్

ఎన్.పీ.ఆర్.డీ వికలాంగుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు ఏశాల గంగాధర్ మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వికలాంగుల పట్ల గౌరవంగా మానవత్వంతో వ్యవహరించాలని, ఈ సమాజంలోని వికలాంగులను సమానవత్వంతో వ్యవహరించాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వికలాంగులకు 5శాతం ఉద్యోగాలలో రిజర్వేషన్ కల్పించాలని, కనీసం నెలకు రూ.10వేలు పెన్షన్ ఇవ్వాలని, అలాగే ఇంటి స్థలంతోపాటు ఇల్లు కట్టుకోవడానికి ఋణం మంజూరు చేయాలని, అనేకమంది వికలాంగులు సదరం సర్టిఫికెట్లు లేక పెన్షన్ రాక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని వారిని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బోధన్ మండల అధ్యక్షులు గైని రాములు, బోధన్ మండల కార్యదర్శి షేక్ నజీర్, మండల కమిటీ సభ్యులు గిజ్జి ఎల్లయ్య, బాలమణి, పల్లికొండ చింటూ, ముత్యవార్, సాయినాథ్, ముంజ సాయిలు తదితరులు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీలు



ముగ్గులు వేస్తున్న చిన్నారులు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని పెర్కిట్ విద్యానగర్ అభివృద్ధి కమిటీ వారి ఆధ్వర్యంలో సంక్రాంతి పండగ పురస్కరించుకుని ఆదివారం బాలికలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ప్రద థమ, ద్వితీయ, తృతీయ బహుమతులు కన్సొలేషన్ బహుమతులు బహుకరించారు. ముఖ్య అతిథులుగా కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు ప్రీమియర్ గంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి డమాంకర్ శ్రీనివాస్, కోటగిరి నరస య్య, కోశాధికారి పొలాస లక్ష్మణ్, రఘుపతి, ధర్మపురి సదానందం, గంగామోహన్, డకురి రాజా, విద్యానగర్ అభివృద్ధి కమిటీ మహిళా అధ్యక్షురాలు గాయత్రి విజయ, రాజసులోచన, కవిత, నవనీత, విజయభారతి, వాహిని, అరుంధతి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గోదాదేవి కళ్యాణం

నవతెలంగాణ-ముప్కాల్



మండలంలోని వెంచిర్యాల్ గ్రామంలో ఆదివారం ఉదయం 'శ్రీ బంగారు వెంకటేశ్వర స్వామి' ఆలయంలో గోదాదేవి రంగనాథుల కళ్యాణం భక్తుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయంలో పచ్చని పందిరి వేసి, ఆలయానికి రంగులు వేసి ముస్తాబు చేశారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుంచి ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం భక్తుల సౌకర్యార్థం అన్నదాన కార్యక్రమం చేపట్టినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు, కమిటీ సభ్యులు, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



కుటుంబ సభ్యులకు దూరంగా ఉండి

ఉద్యోగాలు చేస్తున్నాం

- స్పౌజ్ ఫోరం నాయకులు నరేష్ కుమార్

నవతెలంగాణ-ఆర్మూర్



వినతిపత్రం అందజేస్తున్న స్పౌజ్ ఫోరం నాయకులు

కుటుంబ సభ్యులకు దూరంగా ఉండి ఉద్యోగాలు చేస్తున్నామని స్పౌజ్ ఫోరం నాయకులు నరేష్ కుమార్ అన్నారు. పట్టణ కాంగ్రెస్ ప్రొద్దుటూరు వినయ్ రెడ్డిని శనివారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 13 జిల్లాల బదిలీలు చేపట్టాలని, పిల్లలు కుటుంబాలతో సహా వెళ్లి మహిళ ఉపాధ్యాయులు తమ గోడు వెళ్లబోసుకున్న గత ప్రభుత్వం తీసుకొచ్చిన అశాస్త్రీయ విధానాల వలన ఉద్యోగస్తులైన భార్య, భర్తలు వివిధ జిల్లాలకు విసిరివేయబడ్డారని తెలిపారు. మెమో నెంబర్ 1655 ప్రకారం భార్యాభర్తలు ఒకే జిల్లాలో పనిచేయాల్సి ఉన్న 19 జిల్లాలో స్పౌజ్ బదిలీలు జరిపి 13 జిల్లాలను బ్లాక్‌లో ఉంచారని తెలిపారు. ఈ 13 జిల్లాలలో భర్త ఒక జిల్లాలో, భార్య మరో జిల్లాలో, పిల్లలు ఒకదగ్గర, వృద్ధులైన తల్లిదండ్రులు ఇంకో దగ్గర, దీని మూలంగా కుటుంబ వ్యవస్థ చిన్నాభిన్నమవుతుందని చెప్పారు. రెండు సంవత్సరాల నుంచి ధర్నాలు ర్యాలీలు పిల్లలతో సహా రోడ్డెక్కిన కూడా గత ప్రభుత్వం కనికరించలేదని, ఈ సమస్యలో ముఖ్యంగా మహిళలే 85శాతం ఇబ్బందికి గురవుతున్నారని అన్నారు. వందల కిలోమీటర్ల ప్రయాణాలు చేయలేక, పనిచేసే చోట కుటుంబాలను విడిచి ఉండలేక, ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. 2023 జనవరిలో అప్పటి ప్రభుత్వం కేవలం 615 స్పౌజ్ బదిలీలను మాత్రమే జరిపిందని ఇంకా 1500 స్పౌజ్ బదిలీలు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయని తమ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత తొందరగా స్పౌజ్ బదిలీలు జరిపించాలని బాధితులు వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విప్లవ పార్టీల విలీనం విప్లవోద్యమానికి ముందడుగు

- సీపీఐఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర కమిటీ సభ్యులు పి.రామకృష్ణ

నవతెలంగాణ-సిరికొండ



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న రామకృష్ణ

మూడు విప్లవ పార్టీల విలీనం విప్లవోద్యమానికే ముందడుగు అని, విప్లవోద్యమ చరిత్రలో మైలు రాయిలాంటిదని సీపీఐఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర కమిటీ సభ్యులు పి.రామకృష్ణ అన్నారు. మండలంలోని గడ్కోల్ గ్రామంలో ఆదివారం ఖమ్మంలో మార్చ్ 3,4,5 తేదీలలో జరగనున్న మూడు విప్లవ పార్టీల విలీనం జాతీయ సభలకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం విప్లవ పార్టీలు చీలిపోతున్న సమయంలో రివల్యూషనరీ ఇన్సియేటివ్ మూడు విప్లవ పార్టీలు ఐక్యతవైపు అడుగులు వేసి రెండు సంవత్సరాలనుంచి చర్చలు జరిపి విలీనం అవ్వాలని నిర్ణయం తీసుకొని ఖమ్మంలో మార్చ్ 3,4,5 తేదీల్లో జాతీయ మహాసభలు నిర్వహించుకొని ఒకే పార్టీగా, భలమైన విప్లవ పార్టీగా అవతరించబోతుందన్నారు. నేడు దేశంలో మత రాజకీయాలతో బిజెపి మోడీ ప్రజల మధ్య చీలికలు తెచ్చి, తగవులు సృష్టిస్తుందని తెలిపారు. గుజరాత్ వ్యాపారులకు, కార్పొరేట్లకు దేశాన్ని అప్పగిస్తుందని అన్నారు. దేశభక్తి పేరుమీద మొత్తం దేశాన్ని ఆదానీ, అంబానీలకు అప్పగిస్తున్నారని వివరించారు. మతశక్తులకు వ్యతిరేకంగా సెక్యులర్ శక్తులు, ప్రజాస్వామికవాదులతో కలిసి పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐఎంఎల్ ప్రజాపంథా ఆర్మూర్ డివిజన్ సహాయ కార్యదర్శి రమేష్, నాయకులు మల్కి లింబాద్రి, నారాగౌడ్, దామోదర్, కిషోర్, గుండారం సాయరెడ్డి, అనిస్, కిషోర్, కిరణ్, రాములు, సంతోష్, మధు, జె.ఎర్రన్న, జె.బాల్‌రెడ్డి, రాజేశ్వర్, కొమ్మటి సురేందర్, రాజన్న, లక్ష్మణ్, బి.అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలో స్వచ్ఛ కాలనీ

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని జర్నలిస్ట్ కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం స్వచ్ఛకాలనీ, సమైక్య కాలనీ కార్యక్రమం నిర్వహించారు. అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం రెండు గంటలు అనే నినాదంతో 29 వారాలుగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఈ ఆదివారం రోడ్డు నెంబర్ 3లో శ్రమదానం చేశారు. చీపుర్లతో రోడ్డును ఊడ్చారు. రోడ్డుపై నిలిచిన నీటిని, మట్టిని తొలగించారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న వ్యర్థాలను, చెత్తచెదారాన్ని తొలగించి పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు గోసికొండ అశోక్ మాట్లాడుతూ.. జర్నలిస్ట్ కాలనీని పరిశుభ్రంగా ఉంచడానికి ప్రతి ఆదివారం స్వచ్ఛ కాలనీ సమైక్య కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. స్వచ్ఛతలో తమ కాలనీ పట్టణానికి ఆదర్శంగా నిలుస్తోందని తెలిపారు. కమిటీ ప్రధాన కార్యదర్శి బి.కమలాకర్, ఉపాధ్యక్షులు కొక్కెర భూమన్న, కోశాధికారి సత్యనారాయణగౌడ్, కార్యదర్శులు కొంతం రాజు, సాయన్న, రాజ్‌కుమార్, కార్యవర్గ సభ్యుడు ఆవేజ్, ఆలయ కమిటీ కోశాధికారి ఎర్ర భూమయ్య, ఎస్సారెస్పి డీఈ గణేష్, ఎల్టీ కుమార్, బొల్లు జీవన్, ఖదీర్, భాజన్న తదితరులు పాల్గొన్నారు.



జపాన్, జర్మనీలో నర్సింగ్ ఉద్యోగావకాశాలు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

తెలంగాణ ప్రభుత్వం, కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాల శాఖ కింద రిజిస్టర్డ్ రిక్రూట్‌మెంట్ ఏజెన్సీ అయిన తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమి టెడ్ (టామ్‌కామ్) జపాన్, జర్మనీలలో నర్సింగ్ ఉద్యోగ అవకాశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తోందని నిజామా బాద్ జిల్లా ఉపాధి అధికారి ఎస్.శ్రీనివాస్ తెలిపారు. 22 నుంచి 30 సంవత్సరాల వయస్సు గల బీఎస్సీ నర్సింగ్, జీఎన్ఎం, ఏఎన్ఎం డిప్లొమా హెూల్డర్లు జపాన్‌లో నర్సిం గ్ ఉద్యోగావకాశాల కోసం దరఖాస్తు చేసుకోవచ్చునని పేర్కొన్నారు. విజయవంతంగా స్థానం పొందిన అభ్యర్థు లు నెలకు రూ.1.5 నుంచి 1.8 లక్షలు పొందుతారని తెలిపారు. జర్మనీలో నర్సింగ్ అప్రెంటిస్‌షిప్ ప్రోగ్రామ్ కోసం, 18-28 సంవత్సరాల వయస్సులో ఇంటర్మీడియ ట్‌లో 60శాతం లేదా అంతకంటే ఎక్కువ మార్కులు సాధించిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చునని పేర్కొన్నారు. జర్మనీలో విజయవంతమైన ప్లేస్‌మెంట్‌పై అభ్యర్థులు శిక్షణ సమయంలో నెలకు ఇండియా రూ.లక్ష స్టైపెండ్, ఉద్యోగ నియామకం తర్వాత నెలకు రూ.3లక్షల జీతం పొందుతారని వివరించారు. జపనీస్, జర్మన్ భాషలపై రెసిడెన్షియల్ శిక్షణ, అలాగే జపాన్, జర్మనీలలో పని చేయడానికి అవసరమైన అదనపు వృత్తిపరమైన నైపుణ్యాలు ఎంపికైన అభ్యర్థులకు హైదరాబాద్‌లో అందిస్తారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఆసక్తి గల అభ్యర్థులు తమ రెజ్యూమ్‌లను omcom.germany@gmail.coకు మెయిల్ చేయవచ్చు లేదా 8919047600, 9573945684, 6302292450ను సంప్రదించాలని సూచించారు.

ముగ్గువేసి వినూత్న నిరసన

నవతెలంగాణ-ఆర్మూర్



భర్త ఒకచోట, భార్య ఒకచోట, పిల్లలు ఒకచోట గత ప్రభుత్వ 317 జీవోతో కుటుంబాలు చిన్నాభిన్నమవుతున్నాయంటూ తెలుపుతూ పట్టణంలో ఆదివారం ముగ్గు వేసి తమ నిరసన తెలిపారు. స్పౌజ్ కుటుంబ సభ్యులు.. నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తమ సమస్యలను తీర్చాలని వారు కోరారు.

అయ్యప్ప ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి



మండలంలోని ఉప్లూర్ గ్రామంలో ఋషికొండ అయ్యప్ప క్షేత్రంలో ఆదివారం ఏకశిల ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ధ్వజ స్తంభానికి పూజలు నిర్వహించి, భక్తిశ్రద్ధలతో ఏకశిల ధ్వజస్తంభాన్ని ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా మేడారం భూమన్న గురుస్వామి మాట్లాడుతూ.. సోమవారం మకర సంక్రాంతి సందర్భంగా సాయంత్రం 4గంటల నుంచి 6గంటల వరకు ఋషికొండ అయ్యప్ప క్షేత్రంలో హిందూ ధర్మం ఆస్థాన పండితులు కొడకొండ్ల శ్రీరామ శరణ్ శర్మ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామికి పల్లకి సేవ, పుష్పాభిషేకం, నెయ్యాభిషేకం కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు తెలిపారు. అనంతరం 6:30 నిమిషాలకు మహా మంగళహారతి, అఖండజ్యోతి దివ్య దర్శనం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్దఎత్తున పాల్గొని స్వామి వారి దివ్య ఆశీస్సులు పొందాలని కోరారు. కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు రాజేందర్, బద్దం తిరుపతిరెడ్డి, భోగ శ్యామ్, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కవిత క్యాంప్ కార్యాలయం వద్ద

భోగి వేడుకలు



భోగి వేడుకలు నిర్వహిస్తున్న నాయకులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్‌లో ఎమ్మెల్సీ కవిత క్యాంప్ కార్యాలయం వద్ద భారత్ జాగృతి ఆధ్వర్యంలో భోగి వేడుకలు ఆదివారం ఉదయం ఘనంగా నిర్వహించారు. డు డు బసవన్నల విన్యాసాలు భోగిమంటలతో సంబరాలు జరిపారు. సంక్రాంతి పండుగ అందరి జీవితాల్లో క్రాంతి నింపాలని జాగృతి నాయకులు ఆకాంక్షించారు. సంస్కృతి సంప్రదాయాలను విశ్వవ్యాప్తం చేసిన జాగృతి ఆధ్వర్యంలో ఇలాంటి పండగలు జరపటం ఆనవాయితీ అని జాగృతి నాయకులు తెలిపారు. సంప్రదాయ బద్ధంగా జరిగిన ఈ వేడుకలు అందరినీ ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో నగర మేయర్ నీతు కిరణ్, జాగృతి జిల్లా అధ్యక్షులు అవంతి రావు, రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు సుధం లక్ష్మి జాగృతి రాష్ట్ర నాయకులు సుధాకర్, లక్ష్మీనారాయణ, మహిళా నాయకురాలు అపర్ణ, బీఆర్ఎస్ నాయకులు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన మండల నాయకులు

నవతెలంగాణ-ముప్కాల్

మకర సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు ఆదివారం మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. తెలిపిన వారిలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీల అధ్యక్షులు మగ్గిడి ముత్యంరెడ్డి, ముస్కు భూమేశ్వర్ రెడ్డి, గడ్డం సంతోష్ రెడ్డి, స్థానిక ఎంపీపీ సామ పద్మ-వెంకట్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యులు బద్దం నర్సవ్వ-నర్సారెడ్డి, వైస్ ఎంపీపీ ఆకుల చిన్న రాజన్న, ఎంపీడీవో దామోదర్, తహశీల్దార్ వనజ రాణి, ఎస్ఐ భాస్కరాచారి, వ్యవసాయాధికారి రాజ్‌కుమార్, ఎంపీవో భరత్‌చంద్ర, డిప్యూటీ తహశీల్దార్ శ్రీకాంత్, కోఆప్షన్ సభ్యులు మునిరోద్దీన్, సర్పంచుల సంఘం అధ్యక్షులు ఆకుల రాజారెడ్డి, ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు జోషి వెంకట్‌రాజ్, రెంజర్ల, వేంపల్లి ప్రాథమిక సహకార సంఘం చైర్మెన్లు కె.గంగాధర్, జక్క రాజేశ్వర్, ఆయా పార్టీల గ్రామ అధ్యక్షులు, యువజన సంఘం నాయకులు తదితరులున్నారు.

పెద్దరామ మందిరంలో పూజలో పాల్గొన్న అర్బన్ ఎమ్మెల్యే



నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నగరంలోని పెద్ద రామ మందిరంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పూజ కార్యక్రమాలు నిర్వహించారు. మొదట రాములవారిని దర్శించుకొని పూజ కార్యక్రమం అనంతరం గోకల్ సేవ కార్యక్రమం నిర్వహించి గోపూజ కార్యక్రమంలో పాల్గొని గోమాత ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ నెల 22న అయోధ్య రామ మందిర పున్న ప్రతిష్ఠాపన కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిలో దీపావళి జరుపుకుంటే రామ జ్యోతులు వెలిగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మీనారాయణ, ఇల్లెందుల ప్రభాకర్, మఠం పవన్, రాజు, శంకర్, గోకుల్ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

ఐద్వా ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా నాగారం బహుజన కాలనీలో ఐద్వా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు ఆదివారం నిర్వహించారు. పోటీల్లో పాల్గొన్న మహిళలు వారి నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి సుజాత మాట్లాడుతూ.. ఈ సంక్రాంతి సందర్భంగా మహిళలపై, యువతులపై ఎలాంటి అఘాయిత్యాలు చోటుచేసుకోకుండా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే తెలుగు ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకురాలు రజియా, నగర నాయకులు ఉషా తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి దేవస్థానాన్ని దర్శించుకున్న జుక్కల్ ఎమ్మెల్యే



నవతెలంగాణ-మద్నూర్

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గెలుపొందిన జుక్కల్ ఎమ్మెల్యే తోటా లక్ష్మీ కాంతారావు ఆదివారం తిరుమల తిరుపతి దేవస్థానాన్ని సందర్శించి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థాన దర్శనంలో జుక్కల్ నియోజకవర్గం ప్రజలు ఎల్లవేళలా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయిపటేల్ తదితరులున్నారు.

ప్రాచీన కాలం నాటి ఆలయాలను కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిది

నవతెలంగాణ-కామారెడ్డి డెస్క్

ప్రాచీన కాలం నాటి ఆలయాలను కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. బిక్కనూర్ మండల కేంద్రంలోని సిద్ధిరామేశ్వర ఆలయం వద్ద ఆలయ కోనేరు పునరుద్ధరణ సందర్భంగా కోనేరు సమీపంలో ఓం నమో శివాయ, భరత నాట్య కార్యక్రమాన్ని కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పురాతన బావులను దాతల సహకారం పునరుద్ధరణ చేయడం వల్ల భావితరాలకు పురాతన కట్టడాల ప్రాముఖ్యత తెలుస్తుందని చెప్పారు. భోగి రోజు ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. జిల్లా ప్రజలకు మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. దాతలు కావూరి కల్పన, రమేష్ ముందుకు రావడం అభినందనీయం కొనియాడారు. తెలంగాణ సాంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుతూ పాడు బడిన బావులను పునరుద్ధరించడం వల్ల భూగర్భ జలాలు పెరుగుతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గుడి సంబరాలు భాగంగా పరంపర సౌజన్యంతో శంకరనంద కళాక్షేత్ర ఆధ్వర్యంలో ఓం నమో శివాయ, భరతనాట్య కార్యక్రమాలు నిర్వహించారు. శివపార్వతుల నృత్యం, భరతనాట్యం కల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుటుంబ సభ్యులు వచ్చి వీక్షించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, జిల్లా నలుమూలల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో ప్రజలు వచ్చి కల ప్రదర్శన ను తిలకించారు.



నృత్యకారులతో కలెక్టర్





నృత్యంతో అలరిస్తున్న కళాకారులు

అనాథ పిల్లలకు ఆర్థిక చేయూత



ఆర్థిక సహాయం చేస్తున్న సేవ సంస్థ నిర్వాహకులు

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని దూపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు అనాథలకు రూ.21,000 వివిధ వాట్సాప్, గూగుల్ పే ద్వారా సేకరించిన డబ్బులను ఈ అనాథలకు తాము మీ సేవ సంస్థ అధినేత లక్ష్మయ్య ఆధ్వర్యంలో అందజేసినట్టు తెలిపారు. ఆదివారం మీ సేవ సంస్థ నిర్వాహకుల ద్వారా అనాథలైన హారిక లక్ష్మణులకు ఈ నగదును అందజేశారు. చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయిన అనాథలను ఆదుకోవాలని తలంపుతో సమస్త వివిధ రకాలుగా నగదును సేకరించి వారికి ఆర్థికంగా బలోపేతం చేయనున్నట్లు వారు పేర్కొన్నారు. ఫోన్ పే ద్వారా తమకు సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో మేము మీ సేవా సంస్థ నిర్వాహకులు మహేష్, గంగాధర్, సాయిలు, సంతోష్, అభిలాష్, రవి, భూమేష్, రఘుపతి, దేవదాస్, గంగపుత్ర సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు బోగి పండ్లు



నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

నిజామాబాద్ నగరంలోని కోటగల్లీలో భోగి సందర్భంగా ఇద్దరు చిన్నారులకు తమ తల్లిదండ్రులు బోగి పండ్లు వేసి పిల్లలను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో ఆనందంగా భోగి వేడుకలు నిర్వహించారు.

ఈ-కేవైసీ నమోదుకు డబ్బులు చెల్లించాల్సిందే

- గ్యాస్ ఏజెన్సీ తీరుతో ఆగ్రహం వ్యక్తం చేస్తున్న మండల ప్రజలు



నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని శ్రీ శబరిశ్వర ఇండియన్ గ్యాస్ ఏజెన్సీలు ఈ-కేవైసీ నమోదు చేయడానికి వినియోగదారుల నుంచి డబ్బులు తీసుకుంటున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్యాస్ కనెక్షన్ ఉన్న వినియోగదారులు తప్పనిసరిగా ఈ-కేవైసీ నమోదు చేసుకోవాలని అందుకు ఎలాంటి గృహ గ్యాస్ వినియోదారులు రుసుము చెల్లించవలసిన అవసరం లేదని సంబంధిత ఆయిల్ కంపెనీలు ఆదేశాలు జారీ చేసినా.. ఆ ఆదేశాలను తుంగలో తొక్కుతూ గృహ గ్యాస్ వినియోదారుల ఒక్కొక్కరి నుంచి గ్యాస్ ఏజెన్సీలు రూ.100 వసూలు చేస్తున్నట్లు సమాచారం. ఈ క్రమంలోనే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రూ.500 లకే గ్యాస్ సిలిండర్ ఇస్తామని ప్రజలకు హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. త్వరలోనే అమలు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉండడంతో గ్యాస్ ఏజెన్సీలు సామాన్య ప్రజల నుంచి ఇలా డబ్బులు తీసుకోవడం పట్ల మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉచితంగా నమోదు చేయాల్సిన ఈ కేవైసీ నమోదు చెయ్యకపోగా, సామాన్య ప్రజల వద్ద వసూళ్లకు పాల్పడిన ఏజెన్సీలపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

7వ బెటాలియన్‌లో భోగి మంటలు, గోదాదేవి కళ్యాణం



బెటాలియన్‌లో భోగి మంటలు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక పోలీస్ 7వ బెటాలియన్ డిచ్‌పల్లిలో ఆదివారం కమాండెంట్ బి.రాంప్రకాష్ ఆధ్వర్యంలో బెటాలియన్ అవరణలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో భోగి మంటలు వేశారు. శ్రీ రంగానాథ స్వామి గోదాదేవి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ కె.భాస్కర్‌రావు, ఆర్‌ఐలు పి.వెంకటేశ్వర్లు, ఎల్.మహేష్, ఎం.నరేష్, కె.శ్యామ్‌రావు ఆర్.ప్రహల్లద్ ఆర్.ఎస్‌ఐలు సిబ్బంది, ఫ్యామిలీ మెంబర్స్, చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

బిసి సంక్షేమ సంఘం మండలాధ్యక్షుడిగా మగ్గిడి సాయిరాం

నవతెలంగాణ-ఆర్మూర్

తెలంగాణ బిసి సంక్షేమ సంఘం ఎన్నారై దుబాయ్ జక్రాన్‌పల్లి మండల అధ్యక్షునిగా మగ్గిడి సాయిరాంను నియమించినట్టు ఎన్ఆర్ఐ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు బట్టు స్వామి ఆదివారం తెలిపారు. బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నరేందర్‌గౌడ్, ఉపాధ్యక్షులు రాజేందర్ ఆదేశాల మేరకు నియమించినట్టు, బిసి ఎన్ఆర్ఐలకు ఎటువంటి సమస్యలు వచ్చినా తీర్చేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు.

రైతుసంఘ ఆధ్వర్యంలో మహిళకు ముగ్గుల పోటీలు



ముగ్గులు వేస్తున్న యువతులు

నవతెలంగాణ-వర్ని(రుద్రూర్)

రాష్ట్ర రైతు సంఘం పిలుపుమేరకు సంక్రాంతి పండగను పురస్కరించుకుని రుద్రూర్ మండల కేంద్రంలోని మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ పోటీలో 22మంది మహిళలు పాల్గొని రంగురంగుముగ్గులతో పోటీపడ్డారు. పోటీలో ప్రతిమ బహుమతి శృతి, ద్వితీయ బహుమతి లావణ్య, తృతీయ బహుమతి శ్రీలత గెలుపొందినట్లు వీరికి రైతు సంఘం అధ్యక్షులు గంగాధర్ అప్ప చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మద్నూర్‌లో వైభవంగా శ్రీ గోదారంగనాథ స్వామి కళ్యాణోత్సవం



నవతెలంగాణ-మద్నూర్

మండల కేంద్రంలోని శ్రీ బాలాజీ మందిరంలో ఆదివారం శ్రీ గోదారంగనాథ స్వామి కళ్యాణోత్సవం భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. మందిరంలో ప్రత్యేక పూజలు చేపట్టిన అనంతరం శ్రీ గోదారంగనాథ స్వామి చిన్నారుల వేషధారణతో ఊరేగింపు ఉత్సవం నిర్వహించారు. అనంతరం బాలాజీ మందిరంలో హారతి చేపట్టి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల పట్టివేత

- రూ.21,200 నగదు స్వాధీనం

నవతెలంగాణ-భీంగల్

పట్టణ కేంద్రంలో పేకాటాడుతున్న ఏడుగురిని పట్టు కొని వారి నుంచి రూ.21,200 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. పట్టణ కేంద్రంలోని ఆదర్శనగర్ కాలనీలో ఓ ఇంటిలో పేకాటాడుతున్నారన్న సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడి చేయగా భీంగల్ పట్టణ కేంద్రంలోని ఆదర్శనగర్ కాలనీకి చెందిన చెందిన రమావత్ తుక్కాజి, బాపూజీనగర్ కాలనీకి చెందిన బషారత్, భీంగల్ మండలంలోని పురానిపేట్, బాబాపూర్ గ్రామాలకు చెందిన తోట రాజశేఖర్, కదం అర్జున్, మోత్యారు బాబురావుగౌడ్, సిరికొండ మండలం పోతునూరు, కొండూరు గ్రామాలకు జమ్మలింగం, మల్కాయి సదానంద్‌ను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.



హసకొత్తూర్‌లో ముగ్గుల పోటీలు



గెలుపొందిన చిన్నారులకు బహుమతులు అందజేత

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని హాసాకొత్తూర్‌లో ఆదివారం గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సంక్రాంతి ఉత్సవంలో భాగంగా మహిళలకు మహా దేవస్వామి ఆలయంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీలలో భాగంగా అందమైన ముగ్గులు మహిళలకు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి సిహెచ్.మాధవి, ద్వితీయ బహుమతి ఆర్.వనిత, తృతీయ బహుమతి ఎం.శ్రీనిధి, నాలుగవ బహుమతి సిహెచ్. సంజన, ఐదవ బహుమతి అనన్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కొమ్ముల రజినీకాంత్, కార్యదర్శి కుందారం శ్రావణ్, ఉపాధ్యక్షులు రాజుల చిన్న బాబయ్య, కోశాధికారి రాధారపు నర్సయ్య, రైటర్ పెద్ది ధన్‌రాజ్, ఖాతాదారు కొమ్మే అంజయ్య, ఉప సర్పంచ్ ఏనుగు రాజేశ్వర్, నోముల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

స్నేహపూరి కాలనీ పార్కు అభివృద్ధి కమిటీ అధ్యక్షులుగా గ్యార సాయిలు



నవతెలంగాణ-కామారెడ్డి

స్నేహపూరి కాలనీ పార్కు అభివృద్ధి కమిటీ కామారెడ్డి అధ్యక్షులుగా గ్యార సాయిలును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కామారెడ్డి పట్టణంలోని స్నేహపురి కాలనీలో గల పార్క్ అభివృద్ధి కమిటీ కాలనీవాసులు ఆదివారం సమావేశం ఏర్పాటు చేసుకొని పాత కమిటీని రద్దుచేసి నూతన కమిటీని 35 మందితో ఎన్నుకున్నట్టు నూతన కమిటీ అధ్యక్షునిగా ఎన్నికైన సాయిలు తెలిపారు. స్నేహపూరి కాలనీ పార్క్ అభివృద్ధి కమిటీ ఉపాధ్యక్షులు బెజ్జంకి నాగేందర్, మహమ్మద్ సాహెబ్ బాబు, ప్రధాన కార్యదర్శి బింగి బాల్‌రాజు, సంయుక్త కార్యదర్శి లోలం శ్రీనివాస్, గోరిటాల ప్రకాష్, కోశాధికారి తాటిపల్లి రమేష్, జాయింట్ కోశాధికారి బందెల మారుతి, కార్యవర్గ సభ్యులు రాజిరెడ్డి, సంతోష్, మలహరి, కిరణ్‌రెడ్డి, విజయ్‌కాంత్, సలహాదారులు జీవన్‌రెడ్డి, బాలకిషన్, బాలరాజు, ఎల్లయ్య, దశరథ్‌రెడ్డి, అర్జున్‌రావు, కన్నెరాం, శ్రీనివాస్‌గౌడ్, శంకర్, సంతోష్, రామ్‌రెడ్డి, తిరుపతి, శ్రీనివాస్ గౌడ్ తదితరులతో కమిటీని ఎన్నుకున్నారు.

పట్టణంలో క్రికెట్ టోర్నీలు ప్రారంభం

నవతెలంగాణ-భీంగల్

పట్టణ కేంద్రంలోని బొర్ర హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో వేముల మంజులమ్మ, చెప్పాలా రామకృష్ణ స్మారక క్రికెట్ టోర్నమెంట్‌లను జెడ్పిటిసి చౌటుపల్లి రవి, ఎంపీపీ మహేష్, మండల అధ్యక్షుడు నరసయ్య, కౌన్సిలర్ సిహెచ్ గంగాధర్ ప్రారంభించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ఆటలతో వివిధ ప్రాంతా లకు చెందిన క్రీడాకారుల మధ్య స్నేహం పెరుగుతుందని, క్రీడాకారులు టోర్నిలో పాల్గొని క్రీడా స్ఫూర్తిని ప్రదర్శిం చాలని అన్నారు. గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని సూచించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నాయకులు కన్నె సురేందర్, శర్మ నాయక్, మున్సిపల్ కౌన్సిలర్లు బోధిరే నర్సయ్య, సిహెచ్ గంగాధర్, బోర్ లింగం, మల్లెల ప్రసాద్, బొదిరే తిరుపతి, సుమన్, టోర్నమెంట్ నిర్వాహన సభ్యులు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



క్రికెట్ టోర్నీను ప్రారంభిస్తున్న దృశ్యం

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు సత్యశోధక్ పాఠశాల విద్యార్థి ఎంపిక



నవతెలంగాణ-సిరికొండ

ఆర్మూర్ సాంఘిక సంక్షేమ పాఠశాల క్రీడా మైదానంలో ఈనెల 16 నుంచి 18వరకు జరగనున్న 67వ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-14 సాఫ్ట్‌బాల్ పోటీలకు సత్యశోధక్ పాఠశాలకు చెందిన విద్యార్థి పి.వర్షిత్ ఎంపికయ్యాడు. పాఠశాలకు చెందిన పి.వర్షిత్ గత సంవత్సరం నవంబర్ నెలలో నిర్వహించిన జిల్లాస్థాయి ఎంపిక పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. కాగా రోహిత్‌ను ఆదివారం పాఠశాలలో రోహిత్‌ను ప్రిన్సిపాల్ ఆర్.నర్సయ్య అభినందించారు. నర్సయ్య మాట్లాడుతూ క్రీడాస్ఫూర్తిని, నైపుణ్యాలను ప్రదర్శించి జాతీయ స్థాయి ఎంపికకు ప్రయత్నించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గంగారెడ్డి, అనిల్, సంతోష్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.